అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY
హైదరాబాద్ సంచిక: 02 సంపుటి: 115 తేదీ: శుక్రవారం 12 - 12 - 2025 ఎడిటర్: ఎం రవీందర్ పేజీలు: 06 వేల: 04

విశ్వసేన వాయిస్, దిన పత్రిక
లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల , నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నెంబర్: 9440701703

## ముఖ్యమంత్రి హామీలకు పొంతన లేదు

- చంద్రబాబు మాటలు, ప్రభుత్వ చర్యలు విరుద్ధం: వైఎస్ షర్మిల
- వేల కోట్ల భారాన్ని ప్రభుత్వం భరించాలని షర్మిల డిమాండ్



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, అమరావతి:** "చెప్పేవి శ్రీరంగనీతులు, చేసేవి దొంగ పనులు" అన్నట్లు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ముఖ్యంగా విద్యుత్ ఛార్జీల పెంపు విషయంలో ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్

2

## విమాన కనెక్టివిటీ విస్తరణ పై పార్లమెంట్‌లో చర్చ



- పలువురు ఎంపీలతో కేంద్ర మంత్రుల భేటీ
- ప్రాంతాల వృద్ధికి విమాన సదుపాయాల ప్రాధాన్యం

2

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, న్యూఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా వివిధ రాష్ట్రాలు, నియోజకవర్గాల్లో విమాన కనెక్టివిటీ అభివృద్ధికి సంబంధించిన

## రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విత్తన బిల్లును తిరస్కరిస్తున్నాం: కేటీఆర్

- కార్పొరేట్‌లకు లాభం, రైతులకు నష్టం చేసే బిల్లు
- విదేశీ విత్తనాలకు ట్రయల్స్ లేకుండానే అనుమతి ప్రమాదకరం
- రాష్ట్రాల అధికారం హరించే కేంద్ర డ్రాఫ్ట్‌పై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త విత్తన బిల్లును బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ బిల్లు రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడే విధంగా రూపొందించబడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. విత్తనాల ధరల నుండి నకిలీ విత్తనాల నియంత్రణ వరకు ప్రతి అంశంలో కూడా రైతు హక్కులను బలహీనపరిచే నిబంధనలు ఉన్నాయని



2

## తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల

- ఖర్గే, ప్రియాంక గాంధీ కి అభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు
- యువ రాష్ట్ర అభివృద్ధికి సిద్ధం చేసిన రోడ్‌మ్యాప్‌పై ప్రశంసలు
- గ్లోబల్ సమ్మిట్ విజయంపై కాంగ్రెస్ అగ్రనేతల సంతోషం
- ఖర్గే, ప్రియాంక గాంధీతో ఢిల్లీలో సమావేశమైన సీఎం రేవంత్

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, న్యూఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా సిద్ధం చేసిన "తెలంగాణ రైజింగ్ - 2047" విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసిన సందర్భంగా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రియాంక గాంధీ సీఎం ఎ. రేవంత్ రెడ్డిని అభినందించారు. దేశంలోనే అత్యంత యువ రాష్ట్రమైన తెలంగాణ భవిష్యత్ ప్రగతికి సీఎం రూపొందించిన రోడ్‌మ్యాప్ అత్యంత సమగ్రంగా ఉందని ఇద్దరు నేతలు ప్రశంసించారు.



2

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# ముఖ్యమంత్రి హామీలకు పొంతన లేదు

మొదటి పేజీ తరువాత

షర్మిల తీవ్రంగా విమర్శించారు. విద్యుత్ నియంత్రణ మండలి విడుదల చేసిన కొత్త ప్రతిపాదనలు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలకు అసలు పొంతన లేకుండా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. విద్యుత్ నియంత్రణ మండలి లక్షల కోట్ల మేర భారం ప్రజలపై మోపేందుకు సిద్ధమవుతుంటే, మరోవైపు ముఖ్యమంత్రి మాత్రం “ఛార్జీలు పెరగవు” అని చెబుతుండటం ప్రజలను తప్పుదారి పట్టించే చర్య అని షర్మిల అన్నారు. ప్రజాభిప్రాయం కోసం ప్రకటన కూడా విడుదలైన దశలో సీఎం మాటలు ఇప్పుడు పాత చింతకాయ పచ్చడిలా మారాయని ఆమె వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడవకముందే ప్రభుత్వం ప్రజలకు వరుసగా షాకులు ఇచ్చిందని షర్మిల అన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల సర్దుబాటు బిల్లులతో జనాల జేబులు ఖాళీ చేశారని, ఇప్పుడు పగటి-రాత్రి ధరలు పేరుతో మరో భారీ భారం మోపేందుకు ప్రయత్నించడం నిజంగా ప్రజలను దోచే చర్య అని ఆమె పేర్కొన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి రాష్ట్ర ప్రజలు ఏడాదికో విపరీత షాక్‌కి గురవుతుండటం దారుణమని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. లోటు పేరుతో ప్రజలపై భారాలు వేయడం అత్యంత అన్యాయం అని షర్మిల అన్నారు. నిజంగా విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సీఎం చెప్పాలనుకుంటే, వెంటనే చర్యలతో నిరూపించాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యుత్ నియంత్రణ మండలి ప్రతిపాదించిన వేల కోట్ల భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని అధికారికంగా ప్రకటించాలని ఆమె కోరారు. ఇప్పటి వరకు ప్రజలపై మోపిన మరో పెద్ద మొత్తంలోని సర్దుబాటు ఛార్జీలను కూడా రద్దు చేస్తున్నట్టు వెంటనే ప్రకటించాలి అని షర్మిల డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే నిజాయితీ చంద్రబాబులో ఉందో లేదో ఇది పరీక్షించే సమయమని ఆమె తేల్చిచెప్పారు.

# రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విత్తన బిల్లును తిరస్కరిస్తున్నాం: కేటీఆర్

మొదటి పేజీ తరువాత

ఆయన పేర్కొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ ఈ బిల్లులో నకిలీ విత్తనాలను కట్టడి చేసే అంశంపై ఎలాంటి స్పష్టత లేదన్నారు. నష్టపోయిన రైతు ఎప్పుడు, ఎలా నష్టపరిహారం పొందాలి అనే విషయంపై కూడా గ్యారంటీ లేకపోవడం ఆందోళనకరమని చెప్పారు. ఇకపోతే విత్తనాల ధర నిర్ణయించే హక్కును పూర్తిగా కేంద్రం, కార్పొరేట్ కంపెనీల వైపుకు మళ్లించడం వల్ల రాష్ట్రాల అధికారాలు దాదాపు రద్దయిపోతాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ విత్తనాలకు ఎలాంటి ఫీల్డ్ ట్రయల్స్ లేకుండా నేరుగా దేశీయ మార్కెట్లోకి ప్రవేశించేందుకు మార్గం సుగమం చేయబడడం వలన, దేశీయ బయోసేఫ్టీ, విత్తన సార్వభౌమత్వం ప్రమాదంలో పడుతుందని కేటీఆర్ హెచ్చరించారు. రైతులు సంప్రదాయంగా సాగు చేసుకునే స్థానిక విత్తనాల భద్రతకు బిల్లులో ఏ హామీ కనిపించడం లేదని కూడా పేర్కొన్నారు. ఈ బిల్లుతో రాష్ట్రాల వ్యవసాయ యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ శాఖలు పూర్తిగా పక్కన పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలకు ప్రాధాన్యత లేకుండా విత్తనాల అంశంపై కేంద్రం ఆధిపత్యం ప్రదర్శించడం రాజ్యాంగ సమతౌల్యాన్ని దెబ్బతీసే చర్య అని కేటీఆర్ విమర్శించారు. రైతును కేంద్రంగా ఉంచి, రైతు ప్రయోజనాలే పునాది అయ్యేలా కొత్త విత్తన బిల్లును తీసుకురావాలంటూ కేటీఆర్ డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు అందించిన కంపెనీలను తీవ్రమైన శిక్షలు, భారీ జరిమానాలు వేసి బాధ్యత వహించేలా చట్టం ఉండాలని సూచించారు. రైతుకు నష్టం జరిగినప్పుడు ఎకరానికి గరిష్ఠ దిగుబడి మేరకు నష్టపరిహారం నిర్దిష్ట సమయంలో అందేలా కఠిన నిబంధనలు ఉండాలని సవరణల్లో ప్రతిపాదించారు. త్వరలో మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, రైతు, నిపుణుల అభిప్రాయాలను సంకలనం చేసి కేంద్రానికి మరిన్ని సూచనలు పంపుతామని కేటీఆర్ తెలిపారు. రైతు వ్యతిరేక విత్తన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విమాన కనెక్టివిటీ విస్తరణ పై పార్లమెంట్‌లో చర్చ

మొదటి పేజీ తరువాత

అంశంపై చర్చ జరిగింది. తమ ప్రాంతాల్లో విమాన సదుపాయాలు, ఎయిర్‌పోర్టు విస్తరణ, కొత్త మార్గాల ఏర్పాటు వంటి అంశాలను పలువురు పార్లమెంటేరియన్లు ప్రస్తావించారు. ఈ సందర్భంగా విమాన కనెక్టివిటీ పెంపు ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలకం అని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కేంద్ర పట్టణాభివృద్ధి సహాయ మంత్రి తోకన్ సాహు సహ పలువురు గౌరవ సభ్యులతో సమావేశం జరిగింది. పార్లమెంట్ సభ్యులు పరుషోత్తం రూపాలా, శ్రీరంగ్ బార్నే, డాక్టర్ ఎస్.ఈ. షిండే, ఇరన్నా కడడి, రమేష్ అవస్థి, బి.కే.పార్థసారథి, కలిశెట్టి ప్రతాప్, ఉదయ్ తంగెల్ల, రబీంద్ర నారాయణ తదితరులతో అభివృద్ధి అంశాలపై చర్చించారు. ప్రాంతీయ కనెక్టివిటీ పథకం మరింత బలోపేతం కావాలన్న దృష్టితో, నియోజకవర్గాల అవసరాలు, ప్రజల డిమాండ్, వాణిజ్య పర్యాటక అవకాశాలు వంటి అంశాలను ఎంపీలు వివరించారు. విమాన సదుపాయాలు పెరిగితే ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ప్రవాహం, ఆర్థిక ప్రగతి విస్తృతంగా అభివృద్ధి చెందుతాయని వారు అభిప్రాయపడ్డారు. కేంద్రం ఇప్పటికే చేపట్టిన విమానయాన విస్తరణ, ప్రాంతీయ ఎయిర్‌పోర్టుల అభివృద్ధి, కొత్త మార్గాల అనుమతులపై జరిగిన ఈ చర్చ భవిష్యత్తులో సంబంధించిన ప్రణాళికలకు దిశానిర్దేశం కానుందనే వ్యాఖ్యలు వినిపించాయి.

# తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల

మొదటి పేజీ తరువాత

న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో, ఇటీవల విజయవంతంగా నిర్వహించిన రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, బిజినెస్ దిగ్గజాలు మరియు అంతర్జాతీయ పెట్టుబడిదారుల సమక్షంలో విజన్ డాక్యుమెంట్ విడుదల జరిగిన విధానం గురించి సీఎం రేవంత్ వివరంగా తెలియజేశారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రాబట్టడంలో, అంతర్జాతీయ కంపెనీలతో ముఖ్య ఒప్పందాలు కుదరడంలో ఈ సమ్మిట్ కీలక పాత్ర పోషించిందని ఏఐసీసీ నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్, డాక్టర్ మల్లు రవి, సురేష్ శెట్కార్, బలరాం నాయక్, రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ తదితరులు హాజరయ్యారు. “ఓ విజన్‌తో ముందుకు సాగుతున్న తెలంగాణకు కేంద్రమైన ఈ డాక్యుమెంట్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తుంది” అని కాంగ్రెస్ అగ్రనేతలు అభిప్రాయపడ్డారు.



అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, ఖమ్మం:** ఈనెల 14 న జరిగే రామాపురం గ్రామ సర్పంచి ఎన్నికల్లో నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తున్న వేమూరి సురేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ రామాపురం గ్రామ యావత్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ వేమూరి సురేష్ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ నిరంతరం పేద వర్గాలకు చేదోడు వాదోడుగా ఉంటూ గ్రామంలో ఏ పేదవానికి అయినా ఆపద వచ్చింది అంటే వెంటనే అక్కున చేర్చుకొని నేనున్నానంటూ భరోసాను ఇచ్చి సహకారం అందించే మంచి మనసున్న వేమూరి సురేష్ లాంటి ప్రజా నాయకుడి విజయానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ముఖ్యంగా గ్రామ సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న వ్యక్తిగా యువ నాయకునిగా అందరితో ఆప్యాయంగా కలిసిపోయే వ్యక్తిత్వం ఉన్న వేమూరి సురేష్ గ్రామ సర్పంచ్ గా విజయం సాధిస్తే మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు గ్రామంలో విద్యార్థుల కొరకు గ్రంథాలయాన్ని నిర్మించడంతోపాటు మట్టి రోడ్లను అన్నింటిని నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్లుగా నిర్మాణం చేయడంతో పాటు గ్రామంలో అన్ని వీధుల్లోనూ వీధిలైట్లను ప్రతినెల పర్యవేక్షిస్తూ అవసరమైన చోట వీధిలైట్లను ఏర్పాటు చేయడంతో పాటు గౌరవ మంత్రివర్యులు మరియు గౌరవ శాసన సభ్యుల సహకారంతో మన గ్రామానికి అధిక సంఖ్యలో నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధికి పాటుపడటంతో పాటు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం వారు విడతల వారీగా మంజూరు చేస్తే ఇండ్లలోను ఇండ్లు లేని నిరుపేదలకు అవకాశం కల్పించి ఇండ్లు నిర్మించి గ్రామాన్ని రాష్ట్రంలోని ఓ ఆదర్శ గ్రామంగా నిర్మిస్తారు. కావున గ్రామంలో ఉన్న ప్రజలందరూ సంఘటితంగా మన వేమూరి సురేష్ కి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అదేవిధంగా మునుపెన్నడూ లేనివిధంగా మన గ్రామంలో అన్ని వర్గాలకు సర్పంచ్ గా తన ప్యానల్ లో అవకాశం కల్పించి గ్రామం ఏర్పడిన నాటి నుంచి ఉప సర్పంచిగా అవకాశం రాని గౌడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించి యువకుడు విద్యావంతుడు అందరితో ఆప్యాయంగా కలిసిపోయే కట్టెకోల వెంకన్న గౌడ్ కి ఉప సర్పంచ్ గా అవకాశం కల్పించడం గ్రామం ఏర్పడ్డ నాటి నుంచి రాజకీయ అవకాశాలు దక్కని జంగాలకు ప్రత్యేకంగా 10 వార్డు నెంబర్ గా అవకాశం కల్పించి అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి అన్ని వర్గాల ప్రజల మనసు గెలిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి వేమూరి సురేష్ ని మరియు ఆయన ప్యానల్లో పోటీ చేస్తున్న పదిమంది వార్డు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మైనార్టీ సెల్ నాయకులు షేక్ అబ్దుల్లా, రామాపురం గ్రామ మాజీ విద్యా కమిటీ చైర్మన్ నిదానం సోమయ్య, మోతె శ్రీను, ధనమ్మ, ముత్తయ్య, నాగరాజు, శ్రీను, రాజు, రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక చిన్న పత్రిక ఎడిటర్ లకు శుభవార్త



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11,** మనం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఒడిదుడుకులకు లోనై పత్రికలను నిరంతరం వెలువరిస్తూ ఎన్నో కష్టాలు పడుతున్నప్పటికీ స్థానికంగా అన్ని జిల్లాల్లో ఉన్న సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఎం ప్యానల్ మెంట్ లేని చిన్న పత్రికలను ఉమ్మడి జిల్లాల్లో ఏదో ఒక జిల్లాలో అక్రిడేషన్స్ తీసుకోవాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. దీంతో మీడియం అండ్ స్మాల్ పేపర్స్ అసోసియేషన్ ఆఫ్ నవ్యాంధ్రప్రదేశ్ నాయకులు నేడు సెక్రటేరియట్ 1 బ్లాక్ లో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ ని కలిసి మన పరిస్థితులను వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. చిన్న పత్రికలకు ఉమ్మడి జిల్లాల్లో అక్రిడేషన్స్ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. అర్. ఎన్. ఐ. కలిగి ఉన్న జిల్లా కాక కొత్త జిల్లాలో కూడాఅక్రిడే షన్ తీసుకునే అవకాశం కల్పించిన సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కి అభినందనలు తెలియజేస్తున్నాం. ఈ సందర్భంలో అధ్యక్షులు చంద్రశేఖర్, సెక్రటరీ గురుకాంతాచారి డైరెక్టర్ ను కలిసి జర్నలిస్ట్ ల సమస్యలపై చర్చించడం జరిగింది.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన రెండు రోజుల హ్యకథాన్

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, ఖమ్మం:** విద్యార్థులలోని ఆలోచనలను పదును పెట్టే ఉద్దేశ్యంతో లాంచ్ ప్యాడ్ 1.0 పేరుతో యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రెండు రోజుల హ్యకథాన్ బుధవారంతో ముగిసిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కొత్త విషయాలను ఆలోచించడం సృజనాత్మకత అవుతుందని, కొత్త విషయాలకు రూపాన్ని ఇవ్వడం ఆవిష్కరణ అవుతుందని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఆధునిక సమాజంలో విద్యార్థులకు సృజనాత్మకత లేనిదే మనుగడ కష్టమని తెలియజేసారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హ్యకథాన్ లో భాగంగా 35 బృందాలు పాల్గొనగా విద్య, ఆరోగ్య, వ్యవసాయ, స్వేచ్ఛ, ఆర్థిక రంగం, గ్రీన్ ఎనర్జీ, వినోధం వంటి థీమ్స్ పై విద్యార్థులు వారి వారి ఆలోచనలను ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. మూడు అంచెలుగా పరీక్షించి విజేతలను ఎంపిక చేసినట్లు, గెలుపొందిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలను అందించినట్లు కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. నూతన ఆవిష్కరణలకు సృజనాత్మకత మూలం అని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గెలుపొందిన వారిలో మొదటి స్థానంలో జె. పార్థు. కె. ఆదర్శ్, బి. అభిలాష్, ద్వితీయ స్థానంలో బి. జశిక, కె. ఖ్యాతి, పి. హాసిని తృతీయ స్థానంలో కె. చరణిశ్రీ, పి. శ్రీకృతిక, యల్. అమృత, యమ్. నమ్రత నిలిచారని ప్రకటించారు. మిగిలిన స్థానాలలో టెక్ స్పార్క్, క్యాంపస్ మార్ట్, ఐడియా ఆర్కిటెక్ట్, ఉత్తమ ప్రదర్శనకు గాను స్వప్నిక, యు. జయశ్రీ నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్ క్యుబేషన్ సెల్ ఇనఛార్జ్ డా. మురళీ మోహన్, పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, విభాగాధిపతులు డా. అమిత్ బింధాజ్, డా. చరణ్ సింగ్, డా. సుప్రియ, డా. స్ఫూర్తి, డా. పద్మావతి, డా. పి. రామకృష్ణ, యస్. నాగమణి, డా. జి. ప్రభాకర్, టి.పి.ఒ. యస్. సవిత తదితరులు పాల్గొన్నారు.



అను దినం - జనం వాయిస్ https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



## పంచాయతీల లో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలి

### - రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు కామ్రేడ్ మిరియాల రంగయ్య



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా ఇల్లందులో విజయలక్ష్మి నగర్ ,తిలక్ నగర్ గ్రామపంచాయతీ లలో సిపిఐ పార్టీ అభ్యర్థులు రెండు పంచాయతీ లలో పది మంది అభ్యర్థుల విజయం కోసం పార్టీ శ్రేణులకు సూచనలు చేసిన రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు కామ్రేడ్ మిరియాల రంగయ్య ప్రత్యర్థుల హ్యూహాలకు ప్రతి హ్యూహాలను పన్నాలని ప్రతి కార్యకర్త విశ్రమించకుండా పార్టీ అభ్యర్థుల విజయం కోసం శ్రమించాలని పిలుపు ఇచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ కె సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దేవరకొండ శంకర్, కామ్రేడ్ బందం నాగయ్య, పట్టణ కార్యదర్శి కామ్రేడ్ బాస శ్రీనివాస్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కామ్రేడ్ దాసరి రాజారామ్, బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ ఎండి నజీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కామ్రేడ్ కుమ్మరి రవీందర్, కామ్రేడ్ ఉడుత ఐలయ్య, కామ్రేడ్ బొల్లి కొమరయ్య, కామ్రేడ్ జక్కుల కనకయ్య, కామ్రేడ్ షెక్ వలి, కామ్రేడ్ నెల్లి కొమరయ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్, కమటం చంద్ర కళ, కామ్రేడ్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## బాలోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శన హోరు

## "ఆకట్టుకున్న పిల్లల జానపద నృత్యాల జోరు"



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, ఖమ్మం:** రెండవ రోజు జరిగిన బాలోత్సవం కార్యక్రమంలో పిల్లల జానపద నృత్యాల జోరుతో ఆకట్టుకున్నారు. 30 స్కూల్స్ నుండి విద్యార్థులు రకరకాల వేషధారులై అత్యంత హుషారుగా డ్యాన్స్ లు వేస్తు సందడి చేసారు. ఉదయం 9 గంటల నుండి చిన్నారులు బాలోత్సవంలో జరిగే జానపద నృత్యాలు, వేస్ట్ ఫ్రమ్ బెస్ట్, స్పెల్ బి, కథల పోటీలు మరియు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్స్ లో తమ తమ ప్రతిభను కనపరచారు.. ఈ సందర్భంగా జరిగిన సభలో బాలోత్సవం కన్వీనర్ పై శ్రీనివాసరావు మాట్లాడుతూ డిసెంబర్ 12 శుక్రవారం మధ్యాహ్నం బహుమతి ప్రదానం జరుగుతుంది అన్ని స్కూల్స్ విద్యార్థులు ఈ రెండు రోజుల కార్యక్రమాలు జయప్రదం చేసినట్లు ముగింపు సభను కూడ జయప్రదం చేయాలని కోరారు. విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలియ చేసారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో ఆయా రంగాలకు చెందిన నిపుణులు జడ్జిలుగా వ్యవహరించారు.కె హిమబిందు కూచిపూడి వెంకటేష్, శ్రీదేవి, డాక్టర్ ప్రశాంతి, రౌతు రవి, లలిత, జయశ్రీ, కాంపాటి బాలు, లారెన్స్, భరత్, జక్కంపూడి స్వర్ణ, సమత, రాజ్యలక్ష్మి, శివన్నారాయణ, కె కవితా రాణి, స్వప్న,బండారు రమేష్, బి రవి, సీత, బిజ్జమయ్య మరియు గాయత్రి తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. బాలోత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.



## యుటిఎఫ్ వ్యవస్థాపకులు చెన్నుపాటి లక్ష్మయ్య 58వర్ధంతి ఘనంగా




**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, కూనవరం:** మండల కేంద్రంలోని విద్యా వనరులు కేంద్రంలోని యుటిఎఫ్ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో యుటిఎఫ్ వ్యవస్థాపకులు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య 58 వ వర్ధంతి సభను మండల అధ్యక్షులు అనిగె. నాగేశ్వరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నిర్బంధాలను ఎదిరిస్తూ నిరుపేద ఉపాధ్యాయుల జీవితాలకు ధైర్యాన్ని ఇచ్చి, అధికారుల అవినీతి పెత్తనాన్ని ఎదిరించి సంఘం పెట్టుకొనే అవకాశం లేని రోజులలోనే రాష్ట్ర వ్యాపిత సంఘాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించినా మహానుభావులనీ,ఎయిడెడ్ ఉపాధ్యాయుల టైం స్కేలు, ఇంక్రిమెంట్లు, డిఏ, పెన్షన్, గ్రాట్యూటి, పి. ఎఫ్, జి. ఐ. ఎస్,మున్సిపల్ టీచర్స్ కు పి. ఆర్. సి అమలు, పదవీవిరమణ వయస్సు 60 కి పెంపు వంటి హక్కులు రాయితీలు సాధించిన తొలి తరం నాయకులు అని,నిర్బంధాలను ఎదిరించి తట్టుకుని పనిచేయగలిగిన కార్యకర్తలను తయారు చేసిన ఉద్యమనాయకులు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో శాంత,రాధా, కుమారి, నాగదుర్గ,సత్య వతి,యమానీ, సుల్తాన, ఆనంద్, రాంబాబు, ప్రమీళ, మహతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# భారత్ ఆధిపత్యానికి నూతన బలం

## - భారత వైమానిక సహాయం
## - మానవతా దృక్పథం యొక్క ప్రస్తుత అవసరం
## - భారత్ 'నైబర్హుడ్ ఫస్ట్' పాలసీకి వ్యూహాత్మక స్థిరత్వం కలిగించే చర్య



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 12, డెస్క్:** శ్రీలంక కోసం భారత్ అత్యవసర మానవతా సహాయాన్ని పంపించడం కేవలం ఒక పరిపాలనా చర్య కాదుబీ భారత విదేశాంగ విధానంలోని మూడు ప్రధాన కోణాలను మానవతా బాధ్యత, ప్రాంతీయ భద్రత, జియోపాలిటికల్ సమతుల్యత ఒక్కేసారి ప్రతిబింబించే మహత్తర నిర్ణయం. భారత వాయుసేన సి - 130 జె విమానంలో సుమారు 12 టన్నుల అత్యవసర సరఫరాల రాకతో కోలంబో అంతర్జాతీయ విమానాశ్రయం మరోసారి భారత మిత్రత్వానికి సాక్షిగా నిలిచింది. శ్రీలంకలో ఆర్థిక పునరుద్ధరణ ఇంకా పూర్తిస్థాయిలో సాగని సమయంలో, ఈ సహాయం ఆ దేశానికి ప్రాణదాయక మద్దతుగా మారింది. శ్రీలంక గత కొన్నేళ్లుగా ఆర్థిక అస్థిరత, ఇంధన కొరత, ఆహార సంక్షోభం, సామాజిక అశాంతి ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతదేశం ఇంత వేగంగా, సమగ్రంగా స్పందించడం మానవతా విలువలతో పాటు, దక్షిణాసియా ప్రాంత కేంద్రీకరణలో భారత్ తన నాయకత్వాన్ని కొనసాగించాలన్న ఓ స్పష్టమైన దృక్పథాన్ని సూచిస్తుంది. టెంట్లు, దుప్పట్లు, వైద్య రసదులు, ఆహార ప్యాకెట్లు వంటి సహాయం కేవలం విపత్తు నిర్వహణకే పరిమితం కాకుండా, శ్రీలంక ప్రజల్లో భారతంపై నమ్మకాన్ని బలోపేతం చేసే ముఖ్య అంశంగా మారింది. దక్షిణాసియా రాజకీయాల్లో శ్రీలంక ఒక కీలక స్థానాన్ని కలిగి ఉంది. భారత మహాసముద్రంలో వ్యూహాత్మకంగా ఉన్న ఆ దేశం, పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థ, విదేశీ పెట్టుబడులకు ఉండే అవకాశం ఇవన్నీ కూడా బహుళ శక్తులు పోటీ పడే రంగంగా మార్చాయి. ముఖ్యంగా చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో హంబంటోటా పోర్టు వంటి ప్రాజెక్టులు ప్రాంతీయ శక్తి సమతుల్యతను మార్చాయి. ఈ నేపథ్యంలో భారత్ ఇచ్చిన మానవతా సహాయం కేవలం దయాదాక్షిణ్య చర్య కాకుండా, భూభౌగోళిక రాజకీయాల్లో తన స్థానం పటిష్టం చేసుకునే కీలక నిర్ణయంగా పరిగణించాలి.



ప్రాంతీయ సహకారం పరంగా చూస్తే, భారత్ చేపట్టిన ఈ చర్య ద్వైపాక్షిక మరియు బహుళపాక్షిక సంబంధాలపై ప్రగాఢ ప్రభావం చూపుతుంది. "నైబర్హుడ్ ఫస్ట్" విధానపత్రంలో భారత్ ప్రస్తావించే ప్రధాన సూత్రం పొరుగుదేశాల స్థిరత్వం భారత భద్రతకు అనుసంధానమైందని ఈ సంఘటన ద్వారా మరింత బలపడింది. శ్రీలంకలో ప్రజాస్వామ్య వ్యవస్థ స్థిరంగా ఉండటం, ఆర్థిక పునర్వ్యవస్థీకరణ సాఫీగా జరగడం భారత ప్రయోజనాలను కూడా రక్షించే అంశం. సముద్ర మార్గాల్లో ఇండో పసిఫిక్ భద్రతను పటిష్టం చేయాలంటే శ్రీలంక వంటి దేశాలతో సహకారం విస్తరించాల్సిన అవసరం ఉంది. ఇక ప్రజాభిప్రాయ పరంగా చూస్తే, ఈ సహాయం భారతదేశంపై శ్రీలంక ప్రజల్లో సానుకూలతను పెంచుతోంది. గతంలో 2004 సునామీ సమయంలోనూ భారత్ అందించిన అత్యవసర సహాయం రెండు దేశాల మధ్య బలమైన నమ్మకాన్ని నిర్మించింది. ఇప్పుడు పంపిన ఈ సహాయ ప్యాకేజీలు ఆ సంబంధానికి మరింత బలాన్ని కల్పిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు, సాంస్కృతిక మార్పిడి, రక్షణ సహకారం ఇవన్నీ కూడా ఈ నమ్మకాన్ని ఆధారంగా చేసుకొని ముందుకు సాగుతాయి. ఎదురువైపు నుండి చూస్తే, ఈ సహాయం భారత్‌కు కూడా లాభదాయకమే. దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వం లేకపోతే భారత వాణిజ్యం, సముద్ర రవాణా, భద్రత తీవ్రంగా ప్రభావితమవుతాయి. శ్రీలంక రాజకీయాలు అస్థిరంగా మారితే, విదేశీ శక్తులు ఆ ఖాళీని పూరించేందుకు ప్రయత్నించే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసి, సహాయం ద్వారా సంబంధాల బలపర్చడం ఒక దూరదృష్టి కలిగిన విదేశాంగ వ్యూహం. చివరగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న జియోపాలిటికల్ ఒత్తిళ్ల మధ్య, భారత్ చేపట్టిన ఈ మానవతా చర్య ఒక సందేశం ఇస్తోంది వికసిస్తున్న ప్రపంచంలో బాధ్యతాయుత శక్తిగా భారత్ తన పాత్రను మరువలేదని. పొరుగుదేశాల సమస్యలను తమ సమస్యలుగా భావించే దేశమే నిజమైన ప్రాంతీయ నాయకుడని భారత్ మళ్లీ నిరూపించింది. ఈ చర్య దక్షిణాసియా భవిష్యత్తులో శాంతి, స్థిరత్వం, సహకారం వంటి విలువలకు పునాది వేస్తుందని విశ్లేషకుల అభిప్రాయం.



ఆను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# కేటీఎంకి కొత్త పవర్ బాంబ్..

## - 1390 సూపర్ డ్యూక్ ఆర్ఆర్ వచ్చేస్తోంది!



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, హైదరాబాద్:** పవర్‌కు, పనితీరికే కొత్త నిర్వచనాలు ఇస్తూ వస్తున్న కేటీఎం, ఇప్పుడు తిరిగి బైక్ ప్రేమికుల హృదయాలను గెలుచుకునేందుకు సిద్ధమైంది. ఇప్పటికే మార్కెట్లో తనదైన ముద్ర వేసుకున్న 1390 సూపర్ డ్యూక్ ఆర్ తర్వాత, మరింత అప్‌గ్రేడ్ టెక్నాలజీతో, తేలికైన బాడీతో, ప్రీమియం ఫీచర్లతో కూడిన లిమిటెడ్ ఎడిషన్ 1390 సూపర్ డ్యూక్ ఆర్ఆర్ మోడల్‌ను కంపెనీ విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. యూరోప్ హోమోలోగేషన్ పత్రాల్లో ఈ మోడల్ వివరాలు బయటపడటంతో, బైక్ ప్రియుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ప్రత్యేకంగా బరువు తగ్గించడం, హ్యాండ్లింగ్ మెరుగుపరచడం, రేసింగ్ స్థాయి సస్పెన్షన్ అమర్చడం వంటి అంశాలు ఈ మోడల్‌ను స్టాండర్డ్ వెర్షన్ కంటే మరింత శక్తివంతంగా మార్చనున్నాయి. కొత్త సూపర్ డ్యూక్ ఆర్ఆర్ లో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి స్టాండర్డ్ మోడల్ బరువు 467 పౌండ్లు, ఆర్ఆర్ మోడల్ బరువు మాత్రం 450 పౌండ్లు మాత్రమే. ఇంజిన్ ముందురూపమే 1350 సీసీ వీ – ట్విన్, 10,000 ఆర్‌పిఎం వద్ద 188 హెచ్‌పి, 8,000 ఆర్‌పిఎం వద్ద 107 పౌండ్ – ఫీట్ టార్క్, టైటానియం అక్రపోవిచ్ మఫ్లర్, 17 మిల్లీమీటర్లు వెడల్పైన కొత్త హ్యాండిల్‌బార్, డబ్ల్యుపి ఏపెక్స్ ప్రో అధునాతన సస్పెన్షన్ అమర్చే అవకాశం. స్టాండర్డ్ వెర్షన్ కంటే ఈ మోడల్ ధర ఎక్కువ ఉండటం ఖాయం. ముందుగా ఈ బైక్‌ను ఐసిమా 2025లో ఆవిష్కరించాలని భావించగా, ఆర్థిక ప్రణాళికల మార్పులు వల్ల విడుదల తేదీని మార్చినట్లు సమాచారం. కంపెనీ అధికారిక ప్రకటన మాత్రం త్వరలోనే వచ్చే అవకాశం ఉంది. కేటీఎం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ మోడల్, మార్కెట్లోకి వచ్చిన వెంటనే సూపర్‌నేకెడ్ బైక్ సెగ్మెంట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేయడం ఖాయం.

# ఓటీటీలోకి అల్లరి నరేష్ లేటెస్ట్ సినిమా




**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, హైదరాబాద్:** అల్లరి నరేష్ నటించిన '12ఏ రైల్వే కాలనీ' సినిమా నవంబర్ 21న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హారర్ – అద్భుత సంఘటనల నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో నరేష్ తొలిసారిగా భయానక కథను ఎంచుకోవడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. నాని కసరగడ్డ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో కామాక్షి భాస్కర్ల కథానాయికగా నటించింది. ప్రముఖ రచయిత – దర్శకుడు పొలిమేర అందించిన కథతో సినిమా మీద ముందే ఆసక్తి పెరిగింది. టీజర్, ట్రైలర్ల దశలోనే ప్రేక్షకుల్లో కుతూహలం పెరిగింది. కామెడీ ఇమేజ్‌కు దూరంగా, సీరియస్ హారర్ పాత్రలోకి మారిన నరేష్ ఈ సినిమాతో కొత్త ప్రయోగానికి ప్రయత్నించాడు. అయితే విడుదల అనంతరం ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. కథనం సరికొత్తలా అనిపించలేదని, భయపెట్టే అంశాలు చూసినట్టుగానే ఉన్నాయని అభిప్రాయాలు వెల్లువెత్తాయి. ఫలితంగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. థియేటర్లలో పెద్దగా వసూళ్లు రాకపోవడంతో, సినిమా టీమ్ ఎక్కువ ఆలస్యం చేయకుండా చిత్రాన్ని ఓటీటీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ప్రముఖ డిజిటల్ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ చిత్రానికి ప్రసార హక్కులు పొందింది. ఇప్పుడే, డిసెంబర్ 10 నుంచి '12ఏ రైల్వే కాలనీ' ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్‌లో మిస్ అయినవారికి ఇది మంచి అవకాశం. హారర్, థ్రిల్లర్ కథలను ఆసక్తిగా చూసే ప్రేక్షకుల నుంచి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో మంచి స్పందన లభించే అవకాశముంది. అల్లరి నరేష్ చేసిన ఈ కొత్త ప్రయోగం ఎలా ఉందో తెలుసుకోవాలనుకుంటే.. ఇప్పుడు ప్రైమ్ వీడియోలో చూడొచ్చు.

# అఖండ 2 ప్రీమియర్ షో టికెట్ ధరల పెంపు జీవోపై హైకోర్టు సస్పెన్షన్




**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 11, హైదరాబాద్:** అఖండ 2 ప్రీమియర్ షోల కోసం టికెట్ ధరలు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. సినిమా విడుదలకు కొన్ని గంటల ముందు వచ్చిన ఈ కీలక తీర్పుతో ప్రభుత్వ నిర్ణయానికి తాత్కాలిక బ్రేక్ పడింది. టికెట్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు వెంటనే విచారణ నిర్వహించి, జీవోను అమలు చేయరాదని స్పష్టం చేసింది. దీనితో పాటు సినిమా నిర్మాణ సంస్థ, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నోటీసులు జారీ చేసింది. అఖండ 2 సినిమా అసలు డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా, అనేక కారణాల వల్ల వాయిదా పడింది. చివరకు డిసెంబర్ 12ను రిలీజ్ డేట్‌గా ఫిక్స్ చేశారు. ప్రీమియర్ షోలను ఈ రాత్రే నిర్వహించేందుకు మేకర్స్ పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. అయితే టికెట్ ధరల పెంపు సమస్యపై వచ్చిన హైకోర్టు తీర్పుతో ఇప్పుడు పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది.